క్లుప్తంగా

ఎమరాల్డ్స్ కళాశాలలో ఘనంగా ఈక్వెస్ట్



అర్తి ఫరాక్‌కు యంగ్ మేనేజర్ అవార్డును అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

తిరుపతి సిటీ: ఎల్‌బీసీ రోడ్డులోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఈక్వెస్ట్–2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డిగ్రీ, ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్టాక్ గేమ్, బిజినెస్ క్విజ్, కేస్ స్టడీ, టాలెంట్ హంట్, పివోట్ స్ట్రాటజీ విభాగాలలో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ మాట్లాడుతూ ఉపాధి, ఉద్యోగాలలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులలో పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు తమ కళాశాలలో తరచూ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యంగ్ మేనేజర్ అవార్డ్‌ను ఫైనలియర్ విద్యార్థిని అర్తి ఫరాక్ గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్‌వల్లీ, రమ్యకృష్ణ, భాను కిరణ్, భాగ్యలక్ష్మి, అజిత, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుకు నేడు తుదిగడువు

తిరుపతి అర్బన్: ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేందుకు ఎన్నికల కమిషన్ పలు మినహాయింపులు ఇచ్చింది. అందులో భాగంగా ఎన్నికల డ్యూటీలోని ఉద్యోగులకే కాకుండా 33 అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించింది. ఆ మేరకు వారంతా సోమవారం సాయంత్రంలోపు తమ పరిధిలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద దరఖాస్తు చేయాల్సి ఉంది. దరఖాస్తుతో పాటు అవసరమైన సర్టిఫికెట్ల జిరాక్స్‌లను జతపరచాలి. మరో వైపు 85ఏళ్ల దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద నుంచే ఓటు వేయాలంటే తగిన ఆధారాలతో సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి.

ఘాట్ రోడ్డులో జీపు బోల్తా



తిరుమల : తిరుమల రెండవ ఘాట్ రోడ్డులో ఆదివారం జీపు బోల్తాపడింది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.. తమిళనాడుకు చెందిన భక్తులు శ్రీవారి దర్శనార్థం ప్రైవేటు జీపులో తిరుమలకు బయలుదేరారు. వాహనం ఘాట్ రోడ్డులో అదుపుతప్పి రక్షణ గోడను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 50 సంవత్సరాల భక్తురాలి చేయికి తీవ్రగాయమైంది. మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఘాట్ రోడ్డు భద్రతా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను అంబులెన్స్‌లో తిరుపతి బర్డ్ ఆస్పత్రికి తరలించారు. జీపును పక్కకు తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.


ఓపెన్ వర్సిటీ పరీక్షలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్

తిరుపతి సిటీ : నగరంలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ అధ్యయన కేంద్రంలో ఆదివారం పీజీ, యూజీ విద్యార్థులకు తరగతులు, పరీక్షల వివరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ వై.మల్లికార్జునరావు మాట్లాడుతూ ఓపెన్ వర్సిటీ ద్వారా అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు యూట్యూబ్, వెబ్‌సైట్, వెబ్‌రేడియో వంటి మాధ్యమాల ద్వారా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూజీ, పీజీ పరీక్షల షెడ్యూల్, ప్రాక్టికల్స్, మోడల్ పేపర్ల వివరాలను విద్యార్థులకు వివరించారు. అధ్యయన కేంద్రం ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ వేణుగోపాల్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐపై చర్యలు తీసుకోవాలి



తమ స్థలానికి సంబంధించిన పత్రాలను చూపుతూ మాట్లాడుతున్న బాధితులు

తిరుపతి కల్చరల్: కబ్జాదారులతో కలిసి బాధితుడిపై దురుసుగా ప్రవర్తించిన రేణిగుంట సీఐ మల్లికార్జునపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ నిర్వాహకుడు రెడ్డి శేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బాధితుడు సురేంద్రనాథ్ మాట్లాడుతూ తాను కొన్న స్థలాన్ని ఎలాగైనా కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారులను, వారికి సహకరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీనివాసులు, చంద్రశేఖర్,సావిత్రమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- వార్డుల్లో విస్తృతంగా వైఎస్‌ఆర్ సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం



తిరుపతి 27వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష



8వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి తోడల్లుడు సుప్రతిక్‌రెడ్డి

తిరుపతి మంగళం: నగరంలో ఎన్నడూ లేనంతగా చేసిన అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలోని కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు ఆయా వార్డులలో ఆదివారం భూమన అభినయ్‌రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా తిరుపతి 27వ డివిజన్‌లో మేయర్ డాక్టర్ శిరీష ఎన్నికల ప్రచారం నిర్వహించి, అభినయ్‌ని గెలిపించాలంటూ ఇంటింటా కరపత్రాలను పంచిపెట్టారు. తిరుపతి 8వ డివిజన్‌లో భూమన అభినయ్ తోడల్లుడు సుప్రతిక్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతి 42వ డివిజన్‌లో కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతి 44వ డివిజన్ సుందరయ్య నగర్‌లో కార్పొరేటర్ వరికుంట్ల నారాయణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటరెడ్డి, పార్టీ నాయకులు గిరిధర్‌రెడ్డి, గఫూర్, మురళి, పోలిరెడ్డి నాగిరెడ్డి, చక్రవర్తి, నాదముని, భరణి యాదవ్, చింతా రమేష్, యశోద పాల్గొన్నారు.



తిరుపతి 42వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, వెంకటరెడ్డి



తిరుపతి 44వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ నారాయణ, పోలిరెడ్డి నాగిరెడ్డి

అమ్మల చరిత్ర ఉన్నంత కాలం | అమ్మ ముచ్చట్లు



అమ్మ ముచ్చట్లు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

- పుస్తకావిష్కరణ సభలో కాకరాల

తిరుపతి కల్చరల్: ఈ భూమి మీద అమ్మల చరిత్ర ఉన్నంత కాలం అమ్మ ముచ్చట్లు పుస్తకం శాశ్వతంగా ఉంటుందని ప్రముఖ రంగస్థల, సినీ నటుడు కాకరాల అన్నారు. సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ రచించిన అమ్మ ముచ్చట్లు పుస్తకావిష్కరణ సభ ఆకాశవాణి విశ్రాంత డైరెక్టర్ ఆకుల మల్లేశ్వర రావు అధ్యక్షతన ఆదివారం యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. సభలో కాకరాల పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రముఖ రచయిత్రి ఒంగోలుకు చెందిన కాంతి నల్లూరి పుస్తకాన్ని సమీక్షిస్తూ అమ్మలోని అభ్యుదయ వాదికి, సంప్రదాయ వాదికి మధ్య నిత్యం ఘర్షణ జరుగుతుంటుందని, అభ్యుదయ వాదే ఎప్పుడూ గెలుస్తుంటుందని ఆమె తెలిపారు. నిత్యం ప్రశ్నిస్తూ, తర్కిస్తూ, ఘర్షణ పడుతూ మన మధ్యే అమ్మ ఉంటుందని అన్నారు. పని సంస్కృతికి అమ్మ ఒక ప్రతీక అని తెలిపారు. పుస్తకం చదువుతుంటే సమాజం కోసం వీరేశలింగం, కొడవటిగంటి, శ్రీపాద ఎంత కష్టపడ్డారో తెలుస్తుందని గుర్తు చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఆకుల మల్లేశ్వరరావు మాట్లాడుతూ అమ్మ ముచ్చట్లు రచయిత మనల్ని నడిపిస్తారని, మళ్లీ గతంలోకి తొంగి చూసేలా ఆ పుస్తకం ఆసక్తికరంగా ఉందని పేర్కొన్నారు. వ్యాక్యాల్లో పద చిత్రాలు, భావ చిత్రాలు కూడా ఉన్నాయని తెలిపారు. సాహితీ వేత్త డాక్టర్ డి.ప్రేమావతి మాట్లాడుతూ అమ్మ విమలమ్మకు ధైర్యం ఎక్కువ, శక్తి కూడా ఎక్కువేనని తెలిపారు. అటవీ రేంజ్ అధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జన్మకు మూలమైన అమ్మను అనాథాశ్రమాల్లో ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఇలా చేస్తే మన పిల్లలు కూడా మనల్ని అలాగే చేస్తారని హెచ్చరించారు. ప్రముఖ చిత్రకారిణి కిరణ్ కుమారి, డాక్టర్ బాలాజి, డాక్టర్ గాయత్రి ఆప్తవాక్యాలు పలికారు.

ఆకట్టుకున్న భరతనాట్యం

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన శ్రీరాధిక నృత్య కళానికేతన్, నాట్య గురువు రాధిక అశోక్ ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన భరతనాట్యం విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో భాగంగా మూషికవాహన, పలుకే బంగారమాయేరా, అదివో అల్లదివో, అన్నమ్మ కీర్తనలు, కొడలలో నెలకొన్న, తంద నాన, భావములోన, శంభో శంభో, గరుడగమన, శివ శివ శంకర, మహా గణపతిం, ఓం నమః శివాయ, దేవ దేవం భజే వంటి పాటలకు కళా కారులు శివాని, పూజిత, తేజు, కోమల, హేమ, కుసుమ, స్వర్ణ, విద్య, వైష్ణవి, గీతిక, శివనందిని, తనుశ్రీ, నిత్య, గౌరవి, చరణి, పూజ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నత్యాలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులు కరతాళ ధ్వనులను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



భరత నాట్య ప్రదర్శన

మెకానిక్స్ సంక్షేమమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఆవుల మునిరెడ్డి

తిరుపతి కల్చరల్: జిల్లా పరిధిలోని టూ వీలర్స్ మెకానిక్స్‌తోపాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి తెలిపారు. గాంధీభవన్ ఆవరణలో ఆదివారం అసోసియేషన్ సభ్యుల నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానిక్ వృత్తితో కుటుంబాన్ని పోషించుకుంటున్న ప్రతి మెకానిక్ ఏదైనా ప్రదానికి గురైతే ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే వారికి పూర్తి స్థాయిలో అసోసియేషన్ ద్వారా ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. వైద్య చికిత్సల మేరకు కార్పొరేట్ ఆసుపత్రిలో అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించి వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే మరిన్ని సౌకర్యాలను ప్రభుత్వం నుంచి ఇప్పించేందుకు అసోసియేషన్ తగిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబాలకు తమ వంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మెకానిక్‌లందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ అసోసియేషన్ ద్వారా అవసరమైన ఆసరా పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రభు, కార్యదర్శి జలంధర్, సహాయ కార్యదర్శి గురు ఆచారి, కమిటీ ఇన్ చార్జ్ సోమశేఖర్, సభ్యులు కేశవ, జాకీర్, రాము, మురగ, నాగరాజు, శ్రీను, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సనాతన విలువలు సమాజ ప్రగతికి మూలం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ అవధాని ఆముదాల మురళి

తిరుపతి కల్చరల్: సనాతన విలువలు సమాజ ప్రగతికి మూలమని ప్రముఖ అవధాని ఆముదాల మురళి తెలిపారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం యూత్‌హాస్టల్లో జాతీయ ప్రజా సంబంధాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సనాతన విలువలతో దేశ నిర్మాణం–ప్రజా సంబంధాల పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినఆముదాల మురళి మాట్లాడుతూ సాంకేతికంగా భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతోందని, ఈ పరిస్థితుల్లో టెక్నాలజీ కారణంగా యువత దుర్వ్యసనాలకు లోను కాకుండా సనాతన విలువలు రక్షిస్తాయని చెప్పారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ యువశ్రీ మాట్లాడుతూ సనాతన ధర్మంలో ఉన్న అనుబంధం, స్నేహం వంటి అంశాల గొప్పదనాన్ని తెలియజేశారు. త్రేతాయుగంలో శ్రీరాముడు, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు పాటించిన ఆదర్శాలను సనాతన ధర్మం ద్వారా నేటి యువత నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ వ్యవస్థాపక చైర్మన్ సి.రమాకాంత శర్మ, అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, కార్యదర్శి దుద్యాల చంద్రమోహన్, కోశాధికారి డాక్టర్ చక్రవర్తి రాఘవన్, జాతీయ కార్యవర్గ సభ్యులు హర్షవర్ధన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్ సీకే.రాజు, మాజీ చైర్మన్లు డాక్టర్ ఎన్‌బీ.సుధాకర్ రెడ్డి, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 31 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శనివారం అర్ధరాత్రి వరకు 73,051 మంది స్వామివారిని దర్శించుకోగా, 34,599 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.2.92 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. టిక్కెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పాకాల: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం చెన్నై శంకర నేత్రాలయం, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి సమస్యలతో బాధ పడుతున్న 106 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మరో 17 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరిని ఆదివారం సాయంత్రం సాయంత్రం చెన్నై శంకర నేత్రాలయానికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేసి, భోజనం, వసతి ఏర్పాటు చేసి తిరిగి బుధవారం తీసుకొస్తారని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. పాకాల ప్లాటినం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు విజయ్‌బాబు, కార్యదర్శి జగదీశ్వరి, జీఎంటీ మెంబర్ ఆర్‌వి.ప్రసాద్, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు గురుస్వామినాయుడు, జయరామనాయుడు, దొరస్వామినాయుడు, అనిల్‌కుమార్, మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశక్తిపీఠంలో చండీయాగం ప్రారంభం





చండీయాగం జరిపిస్తున్న మాతాజీ శ్రీరమ్యానంద భారతీ, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు కట్ట సమీపంలోని శ్రీశక్తిపీఠంలో జరుగుతున్న బ్రహ్మోత్సవ కుంభాభిషేకంలో భాగంగా ఆదివారం శ్రీఅష్టోత్తరశత చండీ మహాయాగం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీశక్తిపీఠ వ్యవస్థాపకులు శ్రీసిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ శ్రీరమ్యానంద భారతీ పీఠంలో కొలువైన శ్రీమరకత శక్తి కాళీదేవి, వారాహీదేవీ అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి పంచామృత అభిషేకం చేశారు. మహాచండీయాగం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పూజలో పాల్గొన్న భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.

వైఎస్‌ఆర్ సీపీతోనే సమగ్రాభివృద్ధి

భాకరాపేట: మండల సమగ్రాభివృద్ధి వైఎస్‌ఆర్ సీపీతోనే సాధ్యమని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భాకరాపేటలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదలు ఆర్థికాభివృద్ధికి ప్రభు త్వం చేపట్టిన పథకాలు దోహదపడ్డాయన్నా రు. ప్రభుత్వ సంక్షేమం, చెవిరెడ్డి కుటుంబం చేపట్టిన అభివృద్ధి పార్టీ గెలుపునకు దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నా ప్రతి అడుగూ జన సంక్షేమం కోసమే..

- నాన్న అడుగుజాడల్లో నడుస్తా.. అంకితభావంతో పనిచేస్తా
- చంద్రగిరి నియోజకవర్గ ప్రజలంతా మా కుటుంబ సభ్యులే..
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి పాలన
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి
- మంగళం సప్తగిరినగర్, రణధీర్‌పురం గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం
- బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, యువత



పూలవర్షం కురిపిస్తున్న మహిళలకు అభివాదం చేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: నా ప్రతి అడుగు చంద్రగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే వేస్తానని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. నాన్న అడుగుజాడల్లో నడుస్తా.. అంకితభావంతో ప్రజాసేవకు సంకల్పిస్తానని స్పష్టం చేశారు. ఆదివారం మంగళంలోని సప్తగిరినగర్, రణధీర్‌పురం గ్రామ పంచాయతీల్లో వైఎస్‌ఆర్ సీపీ ఇన్‌చార్జ్‌లు అశోక్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఆయా పంచాయతీల్లోని ప్రతి కాలనీల్లో పార్టీ శ్రేణులు, యువతతో కలిసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించారు. జై జగన్, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం.. వర్ధిల్లాలి అంటూ.. నినాదాలతో హోరెత్తింది. అడుగడుగునా పంచాయతీల్లోని ప్రజలు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ నీరాజనం పలికారు. అనంతరం ప్రతి గడపకూ వెళ్లి చేసిన అభివృద్ధి ని వివరిస్తూ.. కరపత్రాన్ని అందజేస్తూ.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. మీ ఇంటి బిడ్డగా ఆదరించండి.. అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ అన్ని విధాలా అభివృద్ధి చేసిన వైఎస్‌ఆర్ సీపీకే మా మద్దతు అంటూ హామీ ఇచ్చారు. మంగళం బీటీఆర్ కాలనీ వద్ద బహిరంగ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

పరుగులు పెట్టిన అభివృద్ధి

ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన యాభై సంవత్సరాల కాలంలో జరగని విధంగా చంద్రగిరి నియోజకవర్గాన్నిఅభివృద్ధి దిశగా పరుగులు పెట్టించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో సప్తగిరినగర్, రణధీర్‌పురం పంచాయతీలలో రూ.18 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడు ఎంతో సంతోషంగా జీవించగలుగుతున్నారన్నారు. దేశ రాజకీయాలు సైతం జగనన్న సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నారంటే ఎంత గొప్ప పథకాలు అందించారో అర్థమవుతుందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలంతా తమ కుటుంబ సభ్యులుగా బావించి ప్రతి పండుగ, సంతోషాన్ని ప్రజలతో కలిసే జరుపుకున్నామని గుర్తు చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఏ ఇంటిలో వివాహం జరిగినా మా ఇంటి బిడ్డ వివాహంగా భా వారికి పుట్టింటిరె తరహాలో పెళ్లికానుక అందజేశామన్నారు.

మీ ఇంటి బిడ్డగా ఆదరించండి..

సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన మా తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాకు స్ఫూర్తిదాయకమని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధన కోసం ఆయన నిరంతరం పరితపించారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అంకితభావంతో ప్రజా సేవకు సంకల్పిస్తానని వెల్లడించారు. చంద్రగిరి అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే చంద్రగిరి అనేలా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తీర్చిదిద్దారని తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గం నుండి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి సీఎం జగనన్నకు కానుకగా ఇచ్చేందుకు మీరంతా సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ప్రజలు కూడా అంతే ఉత్సాహంతో సిద్ధమంటూ నినదించారు. మీ ఇంటి బిడ్డగా ఆదరించాలని.. మీ రుణం తీర్చుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, అధ్యక్షులు మహ్మద్‌కాసీమ్‌బాషా, రజాక్, వార్డు సభ్యులు దీపశ్రీ, మంజుల, వెంకటసుబ్బమ్మ, మురుగేష్, మహేశ్వరరెడ్డి, సుధ, భాస్కర్‌రెడ్డి, మురళి, సతీ ష్, దేవరాజులు, సోమశేఖర్, భాస్కర్, పార్టీ నాయకులు గురుమూర్తి, సురేష్, అశోక్ పాల్గొన్నారు.



భారీ బైక్ ర్యాలీ

క్లుప్తంగా

సాయినగర్ సర్పంచ్‌కి మోహిత్‌రెడ్డి పరామర్శ



గంగులమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: మండలంలోని సాయినగర్ సర్పంచ్ డీవీ రమణను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు.డీవీ రమణ మాతృమూర్తి గంగులమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం కర్మక్రియలకు మోహిత్‌రెడ్డి హాజరయ్యారు. గంగులమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. మనోధైర్యంతో ఉండాలని, అండగా ఉంటామని సర్పంచ్ రమణకు మోహిత్‌రెడ్డి ధైర్యం చెప్పారు.

వైఎస్సార్ సీపీతోనే సమగ్రాభివృద్ధి

భాకరాపేట: మండల సమగ్రాభివృద్ధి వైఎస్ఆర్ సీపీతోనే సాధ్యమని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భాకరాపేటలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదలు ఆర్థికాభివృద్ధికి ప్రభు త్వం చేపట్టిన పథకాలు దోహదపడ్డాయన్నా రు. ప్రభుత్వ సంక్షేమం, చెవిరెడ్డి కుటుంబం చేపట్టిన అభివృద్ధి పార్టీ గెలుపునకు దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశక్తిపీఠంలో చండీయాగం ప్రారంభం



చండీయాగం జరిపిస్తున్న మాతాజీ శ్రీరమ్యానంద భారతీ

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు కట్ట సమీపంలోని శ్రీశక్తిపీఠంలో జరుగుతున్న బ్రహ్మోత్సవ కుంభాభిషేకంలో భాగంగా ఆదివారం శ్రీఅష్టోత్తరశత చండీ మహాయాగం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా శ్రీశక్తిపీఠ వ్యవస్థాపకులు శ్రీసిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ శ్రీరమ్యానంద భారతీ పీఠంలో కొలువైన శ్రీమరకత శక్తి కాళీదేవి, వారాహీదేవీ అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి పంచామృత అభిషేకం చేశారు. మహాచండీ యాగం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పూజలో పాల్గొన్న భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.



భక్తులకు తీర్థప్రసాదాలు అందిస్తున్న మాతాజీ శ్రీరమ్యానంద భారతీ

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పాకాల: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం చెన్నై శంకర నేత్రాలయం, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి సమస్యలతో బాధ పడుతున్న 106 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మరో 17 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరిని ఆదివారం సాయంత్రం సాయంత్రం చెన్నై శంకర నేత్రాలయానికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేసి, భోజనం , వసతి ఏర్పాటు చేసి తిరిగి బుధవారం తీసుకొస్తారని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. పాకాల ప్లాటినం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు విజయ్‌బాబు, కార్యదర్శి జగదీశ్వరి, జీఎంటీ మెంబర్ ఆర్‌వి.ప్రసాద్, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు గురుస్వామినాయుడు, జయరామనాయుడు, దొరస్వామినాయుడు, అనిల్‌కుమార్, మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మంగళం ఎన్నికల ప్రచారంలో పూల వర్షం కురిపిస్తున్న మహిళలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



మంగళంలో భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ

నా ప్రతి అడుగూ జన సంక్షేమం కోసమే..

- నాన్న అడుగుజాడల్లో నడుస్తా.. అంకితభావంతో పనిచేస్తా
- చంద్రగిరి నియోజకవర్గ ప్రజలంతా మా కుటుంబ సభ్యులే..
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి పాలన
- తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి
- మంగళం సప్తగిరినగర్, రణధీర్‌పురం గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం
- బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, యువత



మంగళం బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: నా ప్రతి అడుగు చంద్రగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే వేస్తానని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. నాన్న అడుగుజాడల్లో నడుస్తా.. అంకితభావంతో ప్రజాసేవకు సంకల్పిస్తానని స్పష్టం చేశారు. ఆదివారం మంగళంలోని సప్తగిరినగర్, రణధీర్‌పురం గ్రామ పంచాయతీల్లో వైఎస్ఆర్ సీపీ ఇన్‌చార్జ్‌లు అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఆయా పంచాయతీల్లోని ప్రతి కాలనీల్లో పార్టీ శ్రేణులు, యువతతో కలిసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించారు. జై జగన్, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం.. వర్ధిల్లాలి అంటూ.. నినాదాలతో హోరెత్తింది. అడుగడుగునా పంచాయతీల్లోని ప్రజలు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ నీరాజనం పలికారు. అనంతరం ప్రతి గడపకూ వెళ్లి చేసిన అభివృద్ధి ని వివరిస్తూ.. కరపత్రాన్ని అందజేస్తూ.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. మీ ఇంటి బిడ్డగా ఆదరించండి.. అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ అన్ని విధాలా అభివృద్ధి చేసిన వైఎస్ఆర్ సీపీకే మా మద్దతు అంటూ హామీ ఇచ్చారు. మంగళం బీటీఆర్ కాలనీ వద్ద బహిరంగ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

పరుగులు పెట్టిన అభివృద్ధి

ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన యాభై సంవత్సరాల కాలంలో జరగని విధంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో సప్తగిరినగర్, రణధీర్‌పురం పంచాయతీలలో రూ.18 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడు ఎంతో సంతోషంగా జీవించగలుగుతున్నారన్నారు. దేశ రాజకీయాలు సైతం జగనన్న సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నారంటే ఎంత గొప్ప పథకాలు అందించారో అర్థమవుతుందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలంతా తమ కుటుంబ సభ్యులుగా బావించి ప్రతి పండుగ, సంతోషాన్ని ప్రజలతో కలిసే జరుపుకున్నామని గుర్తు చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఏ ఇంటిలో వివాహం జరిగినా మా ఇంటి బిడ్డ వివాహంగా భా వారికి పుట్టింటిరె తరహాలో పెళ్లికానుక అందజేశామన్నారు.

ఆదరించి..ఆశీర్వదించండి

సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన మా తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నాకు స్ఫూర్తిదాయకమని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధన కోసం ఆయన నిరంతరం పరితపించారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అంకితభావంతో ప్రజా సేవకు సంకల్పిస్తానని వెల్లడించారు. చంద్రగిరి అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే చంద్రగిరి అనేలా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తీర్చిదిద్దారని తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గం నుండి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి సీఎం జగనన్నకు కానుకగా ఇచ్చేందుకు మీరంతా సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ప్రజలు కూడా అంతే ఉత్సాహంతో సిద్ధమంటూ నినదించారు. మీ ఇంటి బిడ్డగా ఆదరించాలని.. మీ రుణం తీర్చుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, అధ్యక్షులు మహ్మద్‌కాసీమ్‌బాషా, రజాక్, వార్డు సభ్యులు దీపశ్రీ, మంజుల, వెంకటసుబ్బమ్మ, మురుగేష్, మహేశ్వరరెడ్డి, సుధ, భాస్కర్‌రెడ్డి, మురళి, సతీ ష్, దేవరాజులు, సోమశేఖర్, భాస్కర్, పార్టీ నాయకులు గురుమూర్తి, సురేష్, అశోక్ పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తూ...



వీరతిలకం దిద్దుతున్న మహిళ

అడుగడుగునా అపూర్వ స్వాగతం

- మోహిత్ రెడ్డిని గెలిపించాలని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి



ప్రచారంలో చెవిరెడ్డి లక్ష్మికి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలోని రెడ్డి వీధి, ముకుందవీధి, దిగువ వీధి, యారాశివీధి, భజన గుడి వీధుల్లో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి ఆదివారం మోహిత్‌రెడ్డి విజయానికి మద్దతు తెలపాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మికి ప్రతి ఇంటా స్వాగతం పలికి, ఘ నంగా సత్కరించారు. స్థానిక మహిళలు గుమ్మం ముందుకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మికి హారతి ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెపై పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటారు. అనంతరం చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు మే 13వ తేదీ జరిగే పోలింగ్‌కు ప్రతి ఓటర్‌ను దగ్గరుండి పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓటు వేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి ఓటు మనకు ముఖ్యమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అని సూచించారు. పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, చంద్రగిరి గ్రామ పంచాయతీని రూ.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, రానున్న ఎన్నికల్లో మోహిత్‌రెడ్డికి అఖండ మెజారిటీ కట్టబెట్టాలని కోరారు. చంద్రగిరి రూపు మార్చేందుకు మోహిత్‌రెడ్డి గెలుపు ఎంతో అవసరమని, పేదలకు మేలు జరగాలంటే జగనన్నే సీఎం కావాలన్న విషయాన్ని ప్రతి ఇంటికీ చేరువ చేయాలని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న లక్ష్మి

నేడు చిన్నగొట్టిగల్లులో చెవిరెడ్డి లక్ష్మి ప్రచారం

భాకరాపేట: మండల కేంద్రమైన చిన్నగొట్టిగల్లులో చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తల్లి చెవిరెడ్డి లక్ష్మి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు వైఎస్ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు అక్బర్‌ఖాన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 7 గంటలకు చిన్నగొట్టిగల్లులో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం కాలేజీ రోడ్డు నుండి ప్రారంభం అవుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనాలని కోరారు.

మీ ఇంటి బిడ్డగా ఆదరించండి



మంగళం ప్రచారంలో పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- తండ్రికి తగ్గ తనయుడిగా అన్నయ్య అభివృద్ధి చేసి చూపిస్తారు
- మంగళం పంచాయతీలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రచారం

తిరుపతి మంగళం: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలంతా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మీ ఇంటి బిడ్డగా భావించి ఆదరించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కోరారు. తండ్రికి తగ్గ తనయుడిగా అన్నయ్య అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. మంగళం పంచాయతీలో ఆదివారం ఆ పంచాయతీ సర్పంచ్ వరలక్ష్మి రాంబాబు ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీలోని గడప గడపలో హర్షిత్‌రెడ్డికి గజమాలలతో అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి అన్నయ్య మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధే అభిమతంగా, సంక్షేమమే పరమావధిగా అన్నయ్య పనిచేస్తారని తెలిపారు. గంట సేపు అన్నయ్య కోసం సమయం కేటాయించి ఓటు వేసి గెలిపిస్తే ఐదేళ్లు మీ సేవకుడిగా పనిచేస్తాడని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా చంద్రగిరి నియోజకవర్గంలో తన తండ్రి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా చూశారు కదా అన్నారు. అన్నయ్యను గెలిపించి ఆశీర్వదిస్తే అంతకు మించి అభివృద్ధి చేసి చూపుతారన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను ఓటర్లుగా చూడలేదని, తమ కుటుంబ సభ్యులుగా భావించి సేవ చేస్తున్నామన్నారు. మీరు కూడా అన్నయ్యను మీ ఇంటి బిడ్డగా భావించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరెడ్డి రమేష్, అధ్యక్షుడు చిలమంద హరికృష్ణ, ఎంపీటీసీ లక్ష్మీ గణేష్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు అభినందనలు



నూతన దంపతులను అభినందిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ పీర్‌సాహెబ్

తిరుపతి రూరల్: నూతన దంపతులు బహీరా భాను, ఇమాంబాషాలను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభినందించారు. ఆదివారం తన పల్లిలోని పీఎల్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన నిఖా వేడుకల్లో మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

సుపరిపాలన జగనన్నకే సాధ్యం

- అన్నయ్య మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి
- చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి



మీ ఇంటికి మీ మోహిత్ కార్యక్రమంలో పాల్గొన్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

పాకాల: రాష్ట్రానికి జగనన్న పరిపాలన శ్రీరామ రక్ష అని, అలాగే రాష్ట్రానికి సుపరిపాలన అందించగలిగే ఏకై క నాయకుడు జగనన్న మాత్రమేనని చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సామిరెడ్డిపల్లి పంచాయతీలోని అన్ని గ్రామాల్లో మీ ఇంటికి మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ గ్రామానికి విచ్చేసిన ధ్యానేష్‌రెడ్డికి స్థానిక నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధ్యానేష్‌రెడ్డి ప్రతీ గడపకు తిరిగి ప్రజలతో మమేకమై ఉత్సాహంగా ప్రచారాన్ని కొనసాగించారు. అలాగే ప్రజలతో మాట్లాడుతూ నవరత్నాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జగనన్న అని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అన్ని రకాల వయసులో ఉన్న ప్రజలకు ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరేలా సంక్షేమాన్ని అందించారని కొనియాడారు. అలాగే చంద్రగిరి నియోజవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, అందించిన సేవ మాటల్లో చెప్పలేమని, తండ్రి బాటలో నడుస్తూ, తుడా చైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కోట్ల రూపాయల నిధులతో మండలాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. మండలంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని చెప్పి మరీ నిధులు విడుదల చేసి అభివృద్ధిలో పాలుపంచుకున్న నాయకుడు మన మోహిత్‌రెడ్డి అని గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని ఆయనకు కల్పించాలని కోరారు. చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోహిత్‌రెడ్డిని ఆదరించి మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.